వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 03 డిసెంబర్ 2024

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా...

చిన్నమండెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారి పల్లెలో తమ నివాసం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రివర్యులకు విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో నేడు ప్రజా దర్బార్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తున్నారన్నారు. మండల స్థాయి అధికారులు ప్రజా సమస్యల నిర్లక్ష్యం చేయకుండా అక్కడికక్కడే పరిష్కరించినట్లయితే ప్రజా దర్బార్ కు ఎక్కువ మంది ప్రజలు రారన్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

నిండు కుండను తలపిస్తున్న పించా ప్రాజెక్టు

సుండుపల్లి,డిసెంబర్02,ప్రభాతవార్త:

మండలంలో పెంగల్ తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు పించా ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకు గణనీయంగా పెరుగుతోంది పెంగల్ తుఫాన్ కారణంగా గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వరద నీరు అధికంగా చేరుతుండడంతో ప్రాజెక్టులోకి నీరు వస్తూ ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు ప్రస్తుతం నుండి కెపాసిటీ వరకు నీరు ఉంచుతూ మిగిలిన నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు 226 క్యూసెక్కుల ఇన్ఫలో వస్తుందని 996 అడుగుల నీరు 0.242 68 టీఎంసీలు నీరు నిల్వ ఉందని 74.07 శాతం వాటర్ ఉన్నట్లు ఏ ఈ నాగేందర్ నాయక్ తెలిపారు. పించా నదికి ఇరువైపులా పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

భూ సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

ఎప్పుడూ లేని విధంగా గత ప్రభుత్వంలోనే అధిక భూసమస్యలు

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, డిసెంబర్ 02 ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలపై రాబోయే రెండు మూడు సంవత్సరాలలో శాశ్విత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రిని టీడీపీ నాయకులు ఘజమాలతో, దుషాలువ తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గం లో రాబోయే రెండు మూడు సంవత్సరాలలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలకుల అన్యాయం అక్రమాల వల్ల పేద ప్రజలు ఎంతో నష్టపోయారని వారందరికీ త్వరలో న్యాయం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని నియోజకవర్గాలలో ఆయా ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరుగుతోందన్నారు. ఈ ప్రజా దర్బార్ ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వంలో అన్నదమ్ములకు సంబంధించిన భూములు మూడో వ్యక్తి పైన రాయించుకోవడం జరిగిందని అలాంటి సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన భూ సమస్యలపై ప్రజల గోడు వినలేకపోతున్నానన్నారు. భూములు కోల్పోయి కోర్టులకు వెళ్లనా న్యాయం జరగని వారికి ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఏ నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి భూ సమస్యలు రాలేదని కేవలం గత ముఖ్యమంత్రి పాలనలోనే భూ సమస్యలు అధికంగా వచ్చాయన్నారు. ఇవన్నీ ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా పరిష్కరించి భూ బాధితులకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నరు. ఈ కార్యక్రమంలో మాండల తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడివో రెడ్డెయ్య, హౌసింగ్ పి.డి.సాంబ శివ, టీడీపీ మండల నాయకులు యనమల మదన్ మోహన్, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, షేక్ ఆర్తీఫుల్లా, మాజీ జెడ్పిటిసి రెడ్డియ్యయాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, శంకారపు జయరాం, బాబుల్ రెడ్డి, దేవానందరెడ్డి, సిద్ధక వెంకట్రామిరెడ్డి, యాగంటి సుధీర్, జనార్దన్ రెడ్డి, మసూద్, ముక్త్యార్, మల్లి, దండు శ్రీనివాసులు, పి.డి.ఎస్.యు.రాష్ట్ర కార్యదర్శి అంకన్న, కావలి ఆంజనేయులు, రామాంజనేయులు, డీలర్ అన్వర్, నాయకులు పాల్గొన్నారు.

సిసి రోడ్లును ప్రారంభించిన మంత్రి మండిపల్లి

రాయచోటి, డిసెంబర్ 2 ప్రభాత వార్త

మండలం మూలపల్లెలో 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సిసి రోడ్ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు నాణ్యతతో చేపట్టాలని ఎక్కడైనా నాణ్యత లోపం కనిపించినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం మంత్రివర్యులు కసినేనీ విశ్వనాథ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లడం జరిగింది.

ప్రొద్దుటూరులో రౌడీ షీటర్ దారుణ హత్య

ప్రొద్దుటూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రొద్దుటూరులో రౌడీ షీటర్ రాఘవేంద్ర అలియాస్ పప్పీ ని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. వివరాల్లోకి వెళితే, రౌడీషీటర్ పప్పీని ప్రొద్దుటూరులోని స్థానిక బిజిఆర్ లాడ్జిలోని ఒక అద్దె గదిలో తనతో పాటు మద్యం సేవించిన కొంత మంది యువకులు మద్యం బాటిల్ తో తల పగలగొట్టి హత్య చేసినట్లు పోలీసుల అనుమానం. అర్ధరాత్రి 12 గంటల 30 నిమిషాల సమయంలో రూమ్ నుండి అరుపులు కేకలు లాడ్జి సిబ్బందికి వినిపించాయని, అయితే మద్యం మత్తులో యువకులు గొడవ పడుతున్నారేమోనని వారు అనుకున్నట్లు, ఉదయం షాంపూ ప్యాకెట్లు ఇవ్వటానికి రూముకు వెళ్లగా రాఘవేంద్ర అలియాస్ పప్పీ శవమై కనిపించాడని అక్కడి సిబ్బంది పోలీసులకు తెలిపినట్లు తెలిసింది. విషయం దావానలంగా పట్టణం మొత్తం వ్యాపించడంతో ఒక్కసారి పట్టణ ప్రజల ఉలిక్కిపడ్డారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకున్న ప్రొద్దుటూరు ఒకటో పట్టణ పోలీసులు, క్లూస్ టీం తో విచారణ చేపట్టి, డాగ్స్ స్క్వాడ్ రప్పించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. రౌడీ షీటర్ పప్పీ చనిపోవడానికి పాత కక్షలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఇతనుపై పోలీస్ స్టేషన్లో పలు కేసులు ఉన్నట్లు తెలిసింది రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్ కేసు కూడా నమోదు అయినట్లు తెలుస్తోంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హత్యకు గల పూర్తి సమాచారం తెలియ రావలసి ఉంది. సాయంత్రం నాలుగు గంటలకు పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. సంబంధిత వైద్యులు అందుబాటులో లేని కారణంగా పోస్టుమార్టం మంగళవారానికి వాయిదా పడినట్లు తెలుస్తోంది.

శేషాచలం అడవుల్లో ఫెంగల్‌తో కుంభవృష్టి

అన్నమయ్య ప్రాజెక్టుకు 2570 క్యూసెక్కుల వరద... నిండిన పించా ప్రాజెక్టు.... చెయ్యేరు నదికి వరదొచ్చింది

కడప చెన్నై జాతీయ రహదారులు బాలపల్లె వద్ద ఉధృతంగా పరుస్తున్న వరదనీరు

అన్నమయ్య ప్రాజెక్టు స్కిల్ వే వద్ద పరిశీలిస్తున్న అధికారులు

రాజంపేట అర్బన్ , డిసెంబర్2 ప్రభాతవార్త

శేషాచలం అడవుల్లో కుంభవృష్టిగా వర్షం పడుతుండడం రాజంపేట ,రైల్వే కోడూరు నియోజకవర్గాలలోని జల వనరులు కలకలాడుతున్నాయి. కించా ప్రాజెక్టు నిండింది దీంతో ఇరిగేషన్ అయ్యి వెంకట్రామయ్య ప్రాజెక్టు పరిశీలించి ఏఈ నాగేంద్ర నాయక్ కు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ప్రాజెక్టుకు 1072 క్యూసెక్కుల వరదనీరు చేరుతుంది. ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తి కాస్తున్న తరుణంలో నీరు చేరడంతో ఉన్నత అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నీటి నిల్వ విషయంలో సిడబ్ల్యుసి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో నిలువ చేసేందుకు అవకాశం లేదు. మరోవైపు అన్నమయ్య ప్రాజెక్టుకు కూడా 2570 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. బహుద నదికి వరదరావడంతో కడప చెన్నై రహదారిలోని నందలూరు వద్ద జలకల సంతరించుకుంది. ఒకవైపు చెయ్యేరు ,ఇంకోవైపు గుంజన కు వరద రావడంతో పెనగలూరు మండలంలో రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తోంది. దాదాపు అన్ని చెరువులు నిండే అవకాశం ఏర్పడింది. జిల్లాలోని అతిపెద్ద చెరువుల్లో ఒకటైన రాజంపేట మండలం పోలిచేరుకు కూడా పెద్ద ఎత్తున వరదనీరు వచ్చి చేరుతోంది. గత 24 గంటలుగా వస్తున్న వరదనీటి ప్రవాహం అలాగే కొనసాగితే మరో రెండు రోజుల్లో చెరువు నుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓబువారిపల్లి మండలంలో కూడా అన్ని చెరువులకు నీరు చేరుతోంది. శేషాచలం అడవుల్లో కుంభవృష్టి తో కడప చెన్నై జాతీయ రహదారిలోని బాలపల్లె, మామండూరు అటవీ ప్రాంతాల్లో కొండల పై నుంచి పెద్ద ఎత్తున వరదనీరు వచ్చి రోడ్డుపై పడుతోంది. దీంతో పర్యాటకుల సందడి పెరిగింది. సోమవారం సాయంత్రం నాటికి పెద్ద ఎత్తున వరద నీరు కొండల పైనుంచి రావడంతో రాకపోకలు స్తంభించాయి.

ఫెంగల్ తుఫాన్‌తో వణుకుతున్న రైతాంగం

అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచన

రామసముద్రం, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

నేలకొరిగిన పంటలు

ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో జనజీవనం అస్థవ్యస్తంగా మారిందని, గత మూడు రోజులు నుంచి కురుస్తున్న వర్షంతో జనజీవనానికి ఇబ్బంది కలిగింది. తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, పోలీస్, నీటి పారుదల, పశుసంవర్ధక, ట్రాన్స్‌కో అప్రమత్తం చేశామని చెరువుల పరిస్తితిపై సమాచారం అందించాలని తహశీల్దార్ ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు మూతపడ్డాయి. ఆర్టీసి బస్సులు కొన్ని ప్రాంతాలకు పరిమితంగానే నడిచాయి, ఇండ్లనుంచి ప్రజలు రావడం లేదు. ఈ వర్షం వల్ల చెరువుల్లో, గుంతల్లోకి కొద్ది పాటి వర్షపునీరు చేరింది. టమోటా పంటకు భారీగా నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. కోతకు వచ్చిన వరిపంట దెబ్బతిని మొలకెత్తుతుందని రైతులు ఆందోళనచెందుతున్నారు. రైతులు, ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెట్లకింద నిలబడకుండా వంకలు, వాగులు వద్దజాగ్రత్తగా మెలగాలని విద్యుత్ అధికారులు తెలిపారు. దీంతో ప్రజలు అప్రమత్తమై ఇండ్లనుండి బయటకు రాలేకపోయారు.

గుంతలు కాదురా బాబ బావులు.... నాలుగు చక్రాల వాహనాలకే నరకయాతన

రాజంపేట,డిసెంబర్ 02 ,ప్రభాత వార్త :

కడప రేణిగుంట ప్రధాన రహదారి వాహనాలకు, ప్రయాణికులకు, ప్రమాధాలు చవి చూసే ఇబ్బందులను కల్గిస్తుంది. ఆ రోడ్డు పై ఉన్నవి గుంతలు కాదురా బాబు బావులే అన్నట్లు మోకాటి లోతుపైన రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్రవాహనాలు ఎటూ వెళ్లలేని పరిస్థితి అయితే నాలుగు చక్రాల వాహనాలే వెళ్లాలంటే నరకయాతనను అనుభవించాల్సిన పరిస్థితి రైల్వే కోడూరు లోని బాలపల్లె మొదలుకొని రాజంపేట బోయన పల్లె వరకు ఈ రోడ్డుఎపై ఉన్న గుంతలు బావులనే తలపిస్తున్నాయి. కొన్ని వాహనాలైతే గుంతల్లో దిగి ఎక్కలేని పరిస్థితులు ఇరుక్కుపోయి ట్రాఫిక్ కు అంతరాయం కల్గిస్తున్నాయి. గత 3రోజుల నుండి ఎడతెరిపి లేని పెయింగల్ తుఫాన్ వల్ల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రోడ్డు పై ఉన్న చిన్న చిన్న గుంతలు సైతం పెద్ద పెద్ద గుంతలుగా ఏర్పడ్డాయి. దీనికి తోడు గుంతలు నిండా వర్షపు నీరు చేరడంతో వేగంగా వేళ్లే వాహనాలు గుంతలను గమనించక వాటిల్లో దిగబడిపోతున్నాయి. శని, ఆదివారాల్లో ఈ గుంతల్లో పని చాలా వాహనాలకు ఇరుసులు, సస్పెన్స్ దెబ్బతిని చాలా వరకు వాహనాలు అక్కడి కక్కడే నిలిచిపోయాయి. ఈ వర్షాఆనికి దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికుల వాహనాలు గుంతల్లో పడి దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ద్విచక్రవాహనదారులైతే ఎన్ని చోట్ల గుంతల్లో పడి గాయాల పాలై లేచి పోతున్నారో అంతుబట్టని పరిస్థితి. ఇటీవల ప్రభుత్వం గుంతల రహిత రోడ్లుగా గుంతలు పూడ్చేందుకు 861కోట్లతో 22990కిలోమీటర్ల మేర పనులు చేపట్టేందుకు కంకణం కట్టుకుంది. ఇందులో బాగంగా బిట్లు బిట్లుగా మరమ్మత్తు పనులు చేపిట్టిన కాంట్రాక్టర్లు రోడ్లపై చిన్న చిన్న గుంతలు పూడ్చడం తప్ప పెద్ద పెద్ద గుంతల జోలికి వెళ్లలేదు. దీంతో ఈ వర్షానికి పెద్ద గుంతలు మరి కాస్తా పెద్దవై బావులను తలపిస్తుంటే నాలుగైదు రోజుల క్రితం మరమ్మత్తులు చేపట్టిన చిన్న చిన్న గుంతలు కూడా వారు వేసిన తారు లేచిపోయి యదావిధిగానే దర్శనమిస్తున్నాయి. దీంతో అడుగడుగునా హైవే రహదారి గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. గుంతల రహిత పనులు చేపట్టాల్సిన అధికారులు ప్రధానంగా పెద్ద పెద్ద గుంతలపై దృష్టి పెట్టి మరమ్మత్తులు చేపట్టితే వాహనదారులకు ప్రయాణికులకు ప్రమాదాలు తప్పుతాయి. సోమవారం హైవే రోడ్డుపై శెట్టి గుంట వద్ద ఓబుల వారి పల్లె క్రాస్ వద్ద, రెడ్డి పల్లె హోటల్ వద్ద, బోయనపల్లె అన్నమయ్య విగ్రహానికి ఎదురుగా ఏర్పడిన ప్రమాదకరమైన పెద్ద పెద్ద గుంతల వద్ద స్థానిక ప్రజలు నిలబడి సూచిక రాళ్లు పెట్టి వచ్చే పోయే వాహనాలకు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నారు. వీటి పట్ల చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిమ్మరు నీరెత్తినట్లు ఉన్నారు.

వణికిస్తున్న ఫెంగల్ తుఫాన్

జడివానతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

దెబ్బతింటున్న వ్యవసాయ సాగు పంటలు

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

బంగాళఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో నిరవధికంగా జడివాన పడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుఫాన్ వర్షంతో వ్యవసాయ సాగు పంటలు దెబ్బతింటున్నాయి. కోతకొచ్చిన వరిపంట మొలకెత్తుతున్నాయి. జడివాన ప్రభావం వల్ల పాడిపశువులు, వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. నిరవధిక జడివాన వల్ల ప్రభుత్వం సోమవారం పాఠశాలలు, కళాశాలలు, గ్రీవెన్స్ సెల్‌ను కూడా రద్దు చేయడం జరిగింది. సోమవారం మదనపల్లె డివిజన్‌లో నమోదైన వర్షపాతం వివరాలివున్నాయి. మదనపల్లెలో 25.0మిల్లీమీటర్లు, కురబలకోటలో 39.8, నిమ్మనపల్లెలో 53.2, బి.కొత్తకోటలో 27.2, తంబళ్ళపల్లెలో 42.8, పిటిఎంలో 22.6, మొలకలచెరువులో 26.4, పెద్దమండ్యంలో 39.6, కలికిరిలో 30.2, వాల్మీకిపురంలో 32.8, రామసముద్రంలో 14.2చొప్పున వర్షపాతం నమోదైంది. వర్షప్రభావం వల్ల ఈదురుగాలులు, చలిప్రభావం వల్ల పలువురు ఇబ్బందులు పడుతున్నారు. వరి, టమోటా పంట తీవ్రంగా దెబ్బతింది. వర్షాల వల్ల ఎవరూ ఇబ్బందులు పడకుండా సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ ఆధ్వర్యంలో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. తహశీల్దార్ ఖాజాబీ, రూరల్ మండలంలో వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.

వర్షంతో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న తహశీల్దార్

అంధకారంలో కుమ్మరికొట్టాల ఎస్టీ కాలనీ

: గత రెండు మాసాలుగా ఇదేతంతు

: సచివాలయ ఉద్యోగులకు విన్నవించినా ఫలితం శూన్యం

బద్వేలు అర్బన్, డిసెంబర్02 ప్రభాతవార్త :



బద్వేలు మున్సిపాలిటీ పరిధి మైదుకూరు రోడ్డు,కుమ్మరికొట్టాలు ఎస్టీ కాలనీ వద్ద గత రెండు నెలలుగా విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ఆ కాలనీ వాసులు అంధకారంలోనే ఉంటున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ దీపాలు వెలగడం లేదని సంబందిత సచివాలయ సిబ్బందికి తెలిపినప్పటికీ విద్యుత్ దీపాలు ఏర్పాటుచేయకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సాయంత్రం నుంచి రాత్రి సమయాలలో చిన్నారులు, వృద్ధులు వీధులలో తిరగాలంటే భయపడుతున్నారు. ఏదైనా అవసరాలకోసం బయటకు వెళ్లాలన్నా చీకటిగా ఉండడంతో ఇబ్బందులు తప్పడంలేదని వాపోతున్నారు. కావున మున్సిపల్ అధికారులు స్పందించి కుమ్మర కొట్టాల ఎస్టీ కాలనీలో విద్యుత్ దీపాలను మరమ్మతులు చేయించాలని కాలనీవాసులు కోరుతన్నారు.

వైద్య శిబిరాల ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చు

పీలేరు డిసెంబర్ 02 ప్రభాతవార్త ః

సీజనల్ వ్యాధులను వైద్య శిబిరాల ద్వారా నివారించవచ్చని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ తెలిపారు. అధిక వర్షాల్లో ఆరోగ్య సమస్యల నియంత్రణలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సోమవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ పరిశీలించారు. సోమవారం ఆమె పిలేరు పట్టణంలోని సైనిక్ నగర్ లో నిర్వహించిన వైద్య శిభిరాన్ని డిఐఓ తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ముఖ్యంగా సమీప రోజుల్లో కాన్పు కానున్న గర్భిణిస్త్రీలు, నవజాత శిశువులు, వృద్ధులు, మంచానికి పరిమితమైన దీర్ఘకాలిక రోగులను, ఓ బృందంగా ఏర్పరచి వారికి ఆరోగ్య మెళకువలు తెలియజేయాలని అన్నారు. వెచ్చటి వాతావరణం, పరిసరాల పరిశుభ్రత, చాలినన్ని సురక్షిత నీరు, శిశువుకి ఆరు నెలల పాటు తల్లి పాలు, తాజా పౌష్టికాహారం, గురించి ఆరోగ్య బృందం తెలియజేసి, అవసరమైన సేవాలందించాలని చెప్పారు. వర్షాల ఉధృతి తగ్గే వరకు వైద్య శిభిరాలు నిర్వహిస్తూనే ఉండాలని సంభదిత రికార్డ్, రిపోర్ట్ నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ ప్రసన్న, పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం భార్గవి, ప్రమీల కుమారి, సిహెచ్ఓ చంద్రకళ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యల్లమరాజు చెరువును పరిశీలించిన ఎమ్మార్వో

చిట్వేలి, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

చిట్వేలి మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో ఉన్న యల్లమరాజు చెరువును స్థానిక ఎమ్మార్వో మోహన్ కృష్ణ సోమవారం పరిశీలించారు. పెంగల్ తుఫాను కారణంగా చెరువు నిండే దశలో ఉందని తెలిపారు. ఇప్పటివరకు చెరువుకు ఎలాంటి ప్రమాదం లేదన్నారు. కాగా వర్షం ఉధృతి పెరిగితే గుంజన ఏరుకు వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున చిట్వేలి గ్రామ లోతట్టు ప్రజలు అప్రవత్తంగా ఉండాలని తెలిపారు. మండల వ్యాప్తంగా తుఫాను వల్ల ఎలాంటి ఇబ్బంది జరిగినా తమకు తెలియపరచాలని ఎమ్మార్వో మోహన్ కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు భాస్కర్, భుజంగరావు, ఉదయ్ కృష్ణలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం

చిట్వేలి,డిసెంబర్ 2, ప్రభాతవార్త:

ఉల్లాస్ కార్యక్రమం ద్వారా వయోజనులకు విద్యను బోధించడానికి అంగన్వాడి బోధనా సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ఎంపీడీవో సభా భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మోహన్ తెలిపారు. సోమవారం తాను మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వయోజన విద్యను అందించుటకు గుర్తించిన 57 అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీవో మోహన్ తెలియపరిచారు.

అధికారం కోసం ఎన్నికల ముందు అనేక హామీలు

బద్వేల్ అర్బన్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త);

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ అని, మాయమాటలతో ఆయన ఎప్పుడూ ప్రజలను ఇప్పుడు మోసగిస్తుంటారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీల పెంచనని చెప్పిన ఆరు మసాలాలోపే ట్రూ అప్ చార్జీల పేరిట రెండుసార్లు ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మరోసారి తన మార్కు నయ వంచన చేస్తున్నారానీ, ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలు నీటి మూటలు అయ్యాయన్నారు. పేదలపై విద్యుత్, నిత్యవసర వస్తువుల ధరల బాదుడు మాత్రం గ్యారెంటీగా కనిపిస్తోందన్నారు.

సభ్యత్వ నమోదు వేగం పెంచాలని పిలుపు

పీలేరు,డిసెంబరు 02 ప్రభాతవార్తః

నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగం పెంచాలని నియోజకవర్గ తెదేపా శ్రేణులు, కార్యకర్తలు అనుబంధ సంఘాలు, అభిమానులకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెదేపా కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ఆపన్నహస్తం అందించి ఆదుకుంటుందని రూ.100 సభ్యత్వం చెల్లించి కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు సభ్యులుగా చేరాలన్నారు.

సర్వేయర్లకు బయోమెట్రిక్ మినహాయింపు ఇవ్వాలి

పీలేరు,నవంబరు 02 ప్రభాతవార్తః

బయోమెట్రిక్ విధానం నుంచి గ్రామ సర్వేయర్లకు మినహాయింపు ఇవ్వాలని సర్వేయర్లు సోమవారం తహశీల్దారు భీమేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామసభల నందు స్వీకరించబడిన అర్జీల పరిష్కారం కొరకు రీసర్వే హద్దు, రాళ్లపై పేర్లు చెరిపేందుకు సమయం సరిపోదని, పని ఒత్తిడి ఎక్కువగా ఉండటం వలన బయోమెట్రిక్ వేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. తమ ఇబ్బందులను దష్టిలో ఉంచుకుని బయోమెట్రిక్ నుంచి మినహాయింపులు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో మండలంలోని గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

బద్వేలు అర్బన్, డిసెంబర్ 2 (ప్రభాతవార్త)

బద్వేలు పట్టణంలోని సంజీవని ఆసుపత్రిలో ఒక వ్యక్తికి రక్తం అత్యవసరమైంది. ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించిన బద్వేల్ బ్లడ్ డోనర్ సభ్యుడు నాయబ్ హాస్పిటల్‌లో ఉన్న పేషెంట్ కు రక్తదానం చేశారు. బ్లడ్ డోనర్స్ గ్రూప్ ద్వారా అనేకమందికి రక్తదానం చేస్తూ అత్యవసర సమయంలో వెంటనే స్పందించి రక్తదానం చేసే నాయబ్ ను పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నాయబ్ మాట్లాడుతూ ఆస్పత్రిలో ఎవరికైనా రక్తం అత్యవసరమైనప్పుడు మరి కొందరు కూడా ముందుకు వచ్చి రక్తదానం చేసి సమాజ సేవకు యువత తమ వంతు పాటుపడాలని కోరారు. మనం చేసే రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందనే విషయాన్ని గుర్తించాలన్నారు.

దోమల నివారణకు చర్యలు

పులివెందుల రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త ః

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టరు రాఘవేంద్ర అన్నారు. చిన్నరంగాపురం సచివాలయ పరిధిలోని బ్రాహ్మణపల్లె నందు సోమవారం గ్యాంగ్‌వర్క్ ఏర్పాటు చేసి బ్లీచింగ్ పౌడర్, మొలాతియాన్, నీరు నిలిచి ఉన్న చోట ఆయిల్‌బాల్స్ వేశారు.

జిల్లా కాట్వా నూతన కార్యవర్గం

పీలేరు, నవంబరు 02 ప్రభాతవార్తః

కాపు టీచర్సు వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఇటీవల పీలేరులో నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నట్లు రాష్ట్ర సంఘం ఆమోదంతో ఈ కార్యవర్గాన్ని ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర కోశాధికారి పోతంశెట్టి రమేష్ తెలిపారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం సుబ్బారావు హాజరైయ్యారు. గౌరవాధ్యక్షులు సంభావు వెంకటరమణ(రాజంపేట), జిల్లా అధ్యక్షులగా కె.పరశురాం(రాయచోటి), జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం శెట్టి వెంకటరమణ(పీలేరు)జిల్లా కోశాధికారి బ్రహ్మానందం(తంభళ్లపల్లె), జిల్లా సహ అధ్యక్షులు పి.రమణప్ప(మదనపల్లె), జిల్లా ఉపాధ్యక్షులు చీళ్ళ రెడ్డెప్ప(పీలేరు), ఉత్తరాది వెంకటేష్(రైల్వే కోడూరు), ఎం. సతీష్(రాజంపేట), ఈ రామకష్ణ(తంభళ్లపల్లె), సి. రాజారమేష్(రాయచోటి), జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎన్. విజయకుమార్(మదనపల్లె), జిల్లా కార్యదర్శులుగా చింతర్ల రమేష్, నాగినేని మనోహర్, ఎం, వెంకటేశ్వర్లు, ఎం. శ్రీనివాసులు, బి.ఫణీంద్ర, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి శెట్టి సుబ్రహ్మణ్యం, జిల్లా మహిళా కన్వీనర్ అరుణకుమారి, కో కన్వీనర్ శిరీషలు ఎంపికైనారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

వర్షా పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే పలుప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల గత నాలుగురోజులుగా నిరవధికంగా కురుస్తున్న వర్షాలు వల్ల పంటలు సైతం దెబ్బతిన్నాయన్నారు. అంతేకాకుండా పాతబడిన, ప్రభుత్వ కార్యాలయాలు ఉరుస్తుండడంతో జాగ్రత్త వహించాలన్నారు. రూరల్ మండలంలో వర్షంతో దెబ్బతింటున్న పంటలను పరిశీంచాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ఇందిరానగర్‌లోని ఉర్దూపాఠశాలలో వర్షపునీరు చేరడంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే తక్షణం పాఠశాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఉదయం నిమ్మనపల్లె సర్కిల్‌లోని టివిఎస్ షోరూమ్ పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిమ్ వల్ల యువత శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసంతో ఉంటారన్నారు. పాఠశాల సందర్శన కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హామీల అమలకై ఉద్యమిస్తాం

మదనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

మాట్లాడుతున్న దృశ్యం

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని వీటి అమలకై ఉద్యమిస్తామంటూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. సోమవారం ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తి అయినా ఇంతవరకు అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్, వాలంటీర్లు, భవన నిర్మాణ రంగం, ఆటోవర్కర్స్‌కు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు నిరసనలు వ్యక్తం చేసి మంత్రుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఇది మంచి ప్రభుత్వమని ఇంటింటా స్టిక్కర్లు అతికించుకుంటే ప్రయోజనం లేదని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 12న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట అంగన్‌వాడీలు ఐక్యంగా ఆందోలన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవా, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి, వెంకటరమణ, ఇక్బాల్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పూర్తి సమయం తవళం మార్గంలో బస్సు నడపాలి

రవాణామంత్రికి రైతులు విన్నపం

నిమ్మనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం తవళం గ్రామానికి ప్రత్యేకంగా పూర్తి టైమ్ రోజువారి సెటల్‌బస్సును నడపాలని ఆ మార్గంలోని ప్రజలు రాష్ట్ర రవాణాశాఖామంత్రికి సోమవారం ఓ వినతిపత్రం పంపారు. ఇందులో దాదాపు వందమంది సంతకాలతో వినతిపత్రం పంపుతూ తమ గ్రామాల ద్వారా బస్సును నడిపేందకు చర్యలు తీసుకోవాని వినతిపత్రంలో కోరారు.

మన్మోజి కంపెనీతో మిట్స్ ఎంఓయు

ఎంఓయు పత్రాలను మార్చుకొన్న దృశ్యం

కురబలకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల తమిళనాడులోని తిరుచ్చిలోని మన్మోజి టెక్నాజీస్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదర్చుకొందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం వల్ల విద్యార్థుల ఇంటర్నషిప్‌లు, అకడమిక్ ప్రాజెక్టులు, ప్లేస్‌మెంటు ట్రైనింగ్‌లు, ప్లెష్‌మెంటు ఆఫర్లు, విద్యా, వృతిపరమైన వాటిని ప్రోత్సహించడానికి ఈ ఎంఓయు దోహదపడుతుందని ఆయన తెలిపారు. కంపెనీ వ్యవస్థాపకులు డాక్టర్ సురేష్ కన్నయన్‌లు మిట్స్ కళాశాల హెచ్ఓడిలు అవగాహన ఒప్పంద పత్రాలను చేసుకొన్నారని ఆయన తెలిపారు.

విశ్వంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

కురబలకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం డిగ్రీ కళాశాలలో సోమవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించామని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. బెంగుళూరుకు చెందిన అరేగా బిజినెస్ సెల్యూషన్స్‌కంపెని బికాం, బిబిఏ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 68మంది విద్యార్థులు పాల్గొనగా 19మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్లెస్‌మెంటు ఆఫీసర్ హర్షాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి, ప్లేస్‌మెంటు ఆఫీసర్ హర్షద్, హెచ్ఓడిలు లక్ష్మినారాయణ, కోఆర్డినేటర్ సుజిత్‌కుమార్‌లు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

సుంగుమంచిపల్లె వద్ద బందోబస్తు ఏర్పాటు

కొండాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త ః

కొండాపురం మండలంలోని సుగుమంచిపల్లె చెక్‌పోస్టు వద్ద సోమవారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కొండాపురం సీఐ మహమ్మద్ రఫి ఆదేశాల మేరకు తాళ్లప్రొద్దుటూరు ఎస్సై హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ధర్మల్ పవర్ ప్రాజెక్టు వద్ద తాడిపత్రికి చెందిన ప్లెయాష్ లారీలు ఉండడంతో ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎస్టీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

వేంపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త ః

జిల్లాలోని ఎస్టీ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కడప జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మూడే రాజానాయక్ కోరారు. విజయవాడలో సోమవారం ప్రజాదర్బార్‌లో ఉన్న మంత్రి లోకేష్‌ను రాజానాయక్ కలిసి సమస్యల గురించి వివరించారు. జిల్లాలో ఉన్న ఆరు ఎస్టీ హాస్టళ్లు బాడుగ భవనాల్లో నడుస్తున్నాయని, విద్యార్థులు కూడా కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. సమస్యలను విన్న మంత్రి వెంటనే పరిష్కరిస్తామని హామీఇచ్చినట్లు ఉపాధ్యక్షుడు రాజానాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రగతి టీడీపీతోనే సాధ్యమని, పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యం.. కాంగ్రెస్‌తోనే సాధ్యం

వేంపల్లె, డిసెంబరు 2, ప్రభాతవార్త ః

ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీమంత్రి శైలజానాథ్ అన్నారు. వేంపల్లెలో ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి, ప్రతిపక్ష వైకాపాలు దొందూ దొందే అన్నారు. జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే.. చంద్రబాబు కైలాసం చూపిస్తున్నాడన్నారు. సూపర్6 హామీలు అట్టర్‌ఫ్లాప్ అయ్యాయన్నారు. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. తల్లికి వందనం నిల్.. తండ్రికి ఇంధనం ఫుల్ అన్నారు. ఉచిత ఇసుక విధానం ఉత్తుత్తి విధానం అయిందన్నారు. పులివెందులలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నేషనల్ మెడికల్ కమీషన్ 50 ఎంబీబీఎస్ సీట్లు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్దని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీకి హాజరు కాని జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్‌రెడ్డి, ప్రొద్దుటూరు నాయకుడు పూల నజీర్, డాక్టర్ రిత్విక్ గణేష్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, అనీల్‌కుమార్‌రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, సాయి, అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, ఆరుశేర్ల సుబ్బరాయుడు, బద్రి, రవి, రమణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చేయూత

- మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ

సిద్దవటం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

సిద్దవటం మండల మాధవరం-1 గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన 53 సంవత్సరాల వయసు కలిగిన చిన్నక్క కొద్ది రోజుల క్రితం కాలు చెయ్యి పడిపోయి మంచానికే పరిమితం అయ్యింది. భర్త కదిరయ్య, చిన్నక్క ఇద్దరూ ఆలయాల వద్ద యాచిస్తూ వచ్చిన దాంతో జీవనం సాగిస్తుండేవారు. ఉన్నట్లుండి భార్యకు కాలు చెయ్యి పడిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కొంత మేరకు అప్పు చేసి భార్యకు వైద్యం చేయించాడు. కానీ ఇంకా ఆమె ఆరోగ్యం మెరుగు పడక పోవడంతో వైద్య ఖర్చులకు మరియు తినడానికి తిండి లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని మన ఊరి కోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులను అడగగా వారు మానవత్వంతో స్పందించి రూ.12వేలు విరాళాలు సేకరించి అందులో పూట గడవడానికి రూ.5500 విలువైన బియ్యం, ఉప్పు, పప్పు లాంటి నిత్యావసర సరుకులు మిగిలిన రూ.6500 నగదును చిన్నక్క భర్త కదిరయ్యకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా దాతలు స్పందించి నిరుపేద కుటుంబానికి అండగా నేరుగా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ అవ్వారు రవిశంకర్, పుత్తా శ్రీనివాసులు, పుత్తా సుధీర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో బచ్చు వెంకటసుబ్బయ్య మృతి

బద్వేల్ అర్బన్ డిసెంబర్ 2 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్డు ఆర్టిసి బస్టాండ్ వద్ద నివాసం ఉంటున్న కిరాణా వ్యాపారి బచ్చు వెంకటసుబ్బయ్య (56) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు, వివరాల్లోకెళితే ... మృతుడు వెంకటసుబ్బయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు, బచ్చు వెంకట సుబ్బయ్యకు తెల్లవారుజామున గుండెపోటు రావడంతో వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లారు, వెంటనే వైద్యులు వెంకటసుబ్బయ్యకు ప్రాథమిక చికిత్స అందించారు, అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తీసుక వెళ్లాలని వైద్యులు సూచించారు, నెల్లూరు ఓ ప్రైవేట్ హాస్పిటలకు చికిత్స పొందుట కొరకు వెళ్లేసరికి వెంకటసుబ్బయ్య మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు,

ప్రజలు వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

- వై.కోట చెరువును పరిశీలించిన తహసీల్దార్

ఓబులవారిపల్లి, డిసెంబరు 2, ప్రభాతవార్త:

గత 3 రోజులుగా బెంగాల్ తుపాను కారణంగా జడివాన కురుస్తూ ఉండడంతో ప్రజలు కుంటలు, చెరువుల వద్దకు కాలువలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని ఓబులవారిపల్లి తహసీల్దార్ శ్రీధర్‌రావు సూచించారు. సోమవారం మండల పరిధిలోని వై.కోట గాదెల, నూకనపల్లి తదితర పంచాయతీల్లో పర్యటించారు. చెరువులు, కుంటలను, వాగులను, వంకలను పరిశీలించి అధికారులకు ఆయా సర్పంచ్‌లకు ఎంపీటీసీలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోట మాజీ సర్పంచ్ బాలాజీ, ప్రేమ్‌కుమార్, వీఆర్వోలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

రాజంపేటలో బారీ వర్షం

రాజంపేట,డిసెంబర్ 02 ,ప్రభాత వార్త :

గత మూడు రోజుల నుంచి పెయింగల్ తుఫాన్‌తో కొన్ని ప్రాంతాల్లో ఒక మోస్తారు నుంచి బారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ రాజంపేటలో మాత్రం తుంపరలతో కూడిన తొలకిరి చినుకులే పడ్డాయి. ఇటు రాజంపేటకు వర్షమే లేదు ఇంత తుఫాన్‌లోనే వర్షం రాలేదంటే ఇక రాజంపేట గతి ఇంతేనని ప్రజలు అనుకుంటున్న తరుణంలో సోమవారం తెల్లవారుజామునుంచే రాజంపేట ప్రజలకు ఊరటనిచ్చే బారీ వర్షం కురిసింది. ఉదయం మొదలైన రాజంపేట పట్టణంలోని వర్షం ఇక ఆగదు ఏనిమిషం అన్నట్లుగా ఆకాశం నుంచి క్రిందికి వర్షపు దారలు కనిపిస్తునే ఉన్నాయి. గత వారం రోజులుగా తుంపర చినుకుల మద్య తిరుగుతున్న రాజంపేట పట్టణ వాసులు సోమవారం బారి నుంచి అతి బారీగా కురుస్తున్న ఆగని వర్షంతో ఇల్లనుంచి బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈ వర్షంతో పట్టణంలోని వీధులు జలమయమయి ప్రవహించాయి. ఈ నీరు కొంత మేర పోలు చెరువులోనికి కూడా చేరుతున్నాయి. సోమవారం కురిసిన వర్షానికి రాజంపేట పట్టణ ప్రజలు, ఆనందంతో ఉన్నారు. ఇదే వర్షం రెండు మూడు రోజులు పడితే సముద్రంతో తూగే పోలి చెరువు కూడా నిండుతుందనే ఆనందంలో రాజంపేట పట్టణ ప్రజలు ఉన్నారు. ఈ బారీ వర్షంతో అధికార యంత్రాంగం కూడా చెరువునకు, నదునకు సమీపాన ఉన్న నివాస ప్రజలకు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేయడం జరిగింది.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు

సిద్దవటం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని 2023-24 ఉపాధి హామీ సామాజిక తనిఖీల గ్రామసభలు సోమవారం గ్రామ సర్పంచుల అధ్యక్షతన బొగ్గుడివారిపల్లి, మాధవరం, మూలపల్లె, జంగాలపల్లె శాఖరాజుపల్లి, నేకనాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. మాధవరం గ్రామ సభలో ఫీల్డ్ అసిస్టెంట్‌పై పలు ఆరోపణలు రావడంతో విచారణ చేపడతామని ఏపీవో నరసింహులు తెలియజేశారు. ఉపాధి కూలీల దినసరి పనుల్లో నిమిత్తం మస్టర్ నందు సంతకాలు లేకున్నా డబ్బులు ఇవ్వడంపై సామాజిక తనిఖీలలో బహిర్గతమైంది. గతంలో ఫీల్డ్ అసిస్టెంట్‌పై పలుమార్లు ఫిర్యాదులు అందినా అధికారులు వెనకేసుకురావడం జరిగింది. హౌసింగ్ లే అవుట్‌లో పక్కా గృహం నిర్మాణం చేస్తున్న హసీనా బేగం అనే మహిళకు రావాల్సిన డబ్బులు వేరే వారి అకౌంట్‌లో పడడంపై గ్రామసభలో చర్చనీయాంశంగా మారింది. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్థులు గ్రామ సభలో తెలిపారు. ఏపీవో నరసింహులు మాట్లాడుతూ సామాజిక తనిఖీలలో ఫీల్డ్ అసిస్టెంట్‌పై వచ్చిన ఆరోపణపై సమగ్ర విచారణ జరిపి రికవరీ చేస్తామని తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జానకి రామయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, డీఆర్‌పీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బద్వేల్ పురపాలక కార్యాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం

బద్

ప్రోటోకాల్ పాటించ కుండా పనులు ప్రారంభించడం దారుణం : సర్పంచ్ జయరాణెమ్మ

వీరబల్లి, డిసెంబర్ 2, ప్రభాతవార్త : ప్రస్తుతం మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పలు గ్రామాలలో సిసి రోడ్లుకు ప్రోటోకాల్ పాటించకుండా భూమి పూజ చేయడం చాలా దారుణమని వీరబల్లి సర్పంచ్ జయరాణెమ్మ తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులలో గ్రామాలకు సీసీ రోడ్ల పనులకు భూమి పూజలో స్థానిక సర్పంచులకు కానీ, ఎంపీటీసీలు కానీ, ఎంపీపీలకు గాని, తెలుపకుండా అధికార పార్టీ నాయకులు, అధికారులు కలసి ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా సర్పంచ్‌ల నుండి ఎటువంటి రెజేల్యూషన్ లేకుండా పనులు చేపట్టడం చాలా దారుణం అన్నారు. మండల కేంద్రంలో గంగమ్మ దేవాలయం నుండి రైతు భరోసా కేంద్రం వరకు సిసి రోడ్ నిర్మించుటకు సోమవారం భూమి పూజ కార్యక్రమాలను అధికార పార్టీ నాయకులు, అధికారులు చేపట్టడం జరిగింది. అందులోనూ స్థానిక సర్పంచ్ గాని ఎంపీపీ గాని, ఎంపీటీసీ కి గాని తెలుపకపోవడం శోచనీయం అన్నారు. అయితే ఈ పనులు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, పంచాయతీరాజ్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

జాతీయ కీటక జనిత వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

కాశినాయన, డిసెంబర్ 2 ప్రభాతవార్త

జాతీయ కీటక జనిత వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనీజిల్లా మలేరియా అధికారిని మనోరమ పేర్కొన్నారు. సోమవారం నరసాపురం మండలం సావిశెట్టిపల్లి గ్రామాన్ని సందర్శించి జ్వరముతో వున్న వ్యాధిగ్రస్తుల అన్ని ఇళ్లకు పోయి వారి ఆరోగ్య పరిస్థితితులను తెలుసుకోవడం జరిగింది. గ్రామములో నలుగురికి వైరల్ ఫీవర్, ఇద్దరికి టైఫాయిడ్ ఉన్నట్లు గుర్తించడం జరిగింది. అనుమానిత కేసులకు, ఎన్‌యస్ 1, డెంగ్యూ,ఆర్ డిటి, మలేరియా, పరీక్షలు నిర్వహించడం జరిగింది. దాదాపు 39 మందికి చిరు వ్యాధి గ్రస్తులకు వైద్యము చేసి ఉచితముగా మందులను ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, టి. నరసింహా రెడ్డి, హెచ్ ఈఓ, సిహెచ్ఓ, నిర్మల, పిహెచ్ఎన్, శారద, ఆశాలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు

ముద్దనూరు,డిసెంబర్, 2, ప్రభాతవార్త:

ముద్దనూరు పట్టణంలోని శ్రీ గురు ఆంజనేయ రైసమిల్ యజమాని గుర్రప్ప స్వామి ఆధ్వర్యంలో దీక్షలో ఉన్న తన సహచర స్వాములు 350 మందికి సోమవారం బిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం పుణ్యకార్యము అన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాల ధరించిన భక్తులందరూ, గుర్రప్ప స్వామి వారి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అయ్యప్ప స్వామి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీనివాసులు యాదవ్, వేల్పుచర్ల ఓల్ రెడ్డి,ఉప్పులూరు బాలవీరయ్య, నారాయణస్వామి యాదవ్ ఓబులేష్ యాదవ్, ఇతర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

రబీ ఈ పంట నమోదు పరిక్రియను పరిశీలన

పెండ్లిమర్రి, డిసెంబరు 2, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని రబీ 2024 పంట సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోగలరని మండల వ్యవసాయాధికారి జిపి.ఓబులేసు తెలిపారు. సోమవారం తిప్పిరెడ్డిపల్లె, గంగనపల్లె, వెల్లటూరు గ్రామాల్లో ఈ పంట నమోదును పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. రైతులు ప్రధానమంత్రి పసల్ బీమా కింద పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. రైతులు ఇన్సూరెన్స్ చెల్లించి పంటలకు కచ్చితంగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇంత వరకు మండలంలో శనగ 701 ఎకరాలు, మినుము 463 ఎకరాలు, నూగు 241 ఎకరాలు వేరుశనగ 62 ఎకరాలు ఈ పంట నమోదు చేశామని క్షేత్రస్థాయి సిబ్బంది సాయిజ్యోతి, కృష్ణచైతన్య, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పాలనలో ప్రజలపై అధిక పన్నుల భారం

కడప కార్పొరేషన్, దిశంబర్ 2 ప్రభాతవార్త:

రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కడప జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. సోమవారం కడప వైసిపి కార్యాలయంలో విలేకరులతో రవీంద్రారెడ్డి మాట్లాడుతూ బాబు ఐదు నెలల పాలనలో రెండుసార్లు విద్యుత్ బిల్లులు పెంచారని దుయ్యబట్టారు. విద్యుత్ బిల్లులు చూస్తే షాక్ కొడుతున్నాయని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలపై అధిక పన్నుల భారం మోపారని విమర్శించారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశానికి అంటాయన్నారు. ఉచిత ఇసుక పేరుతో ప్రజలను మభ్య పెట్టారన్నారు. టిడిపి నాయకులే మద్యం దుకాణాలు దక్కించుకున్నారని, ఇతరులు యాక్షన్ లో పాల్గొని దక్కించుకుంటే వారి నుంచి కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. ప్రజల సొమ్ము దోచుకుని దోచుకోవడం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్, నాగేంద్రారెడ్డి, ఎఎం.కిరణ్, షఫీ పాల్గొన్నారు.

బాబు సూరిటీ..వీర బాదుడు గ్యారెంటీ..

కడప కార్పొరేషన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త:

ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రచార సభల్లో బాబు సూరిటీ..భవిష్యత్తు గ్యారెంటీ అన్నారని.. అధికారంలోకి వచ్చాక బాబు సూరిటీ..వీర బాదుడు గ్యారెంటీ అని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్ భాష ఎద్దేవ చేశారు. సోమవారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన 6 నెలలలోనే 2 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. రూ.15485 కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపిందని విమర్శించారు. ట్రూ యాప్ చార్జీలు ఎత్తివేస్తానని, చార్జీలు పెంచారని, ఇంధన సర్దుబాటు పేరుతో ప్రజలపై బాదుడు మొదలు పెట్టిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. రూ. 6072 కొట్లు భారం మోపారు. మళ్ళీ ఇప్పుడు యూనిట్ పై 92 పైసలు చొప్పున పెంచుతున్నారని దుయ్యబుట్టారు. రెండు విడుత కింద రూ.9వేల కోట్లు భారం..మొత్తం కలిపి రూ.15 వేల కోట్ల భారం ప్రజలపై వేశారని మండిపడ్డారు. గతంలో సీఎం చంద్రబాబు చేసుకున్న విద్యుత్ ఒప్పందాలు ఈ రాష్ట్రానికి శాపంగా మారాయి. తెదేపా ప్రభుత్వం రూ.4.85 పైసలతో విండ్ పవర్ ఉండేదని.. గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వం రూ.2.49 పైసలతో కొన్నారు. 201419 మధ్య లక్ష కోట్లకు ఒప్పందాలు ఆనాటి బాబు ప్రభుత్వం చేసుకుందని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ లు షఫీ, అజ్మతుల్లా, నాయకులు దాసరి శివ, బిహెచ్ ఇలియాస్, తోట కృష్ణ, మాస్టర్ అహ్మద్, సాయి దత్త, గయాజ్ పాల్గొన్నారు.

వీడని వర్షం, ప్రవహిస్తున్న వాగులు వంకలు

నిండిన చెరువులు, కుంటలు నీట మునిగిన పంటలు

రాజంపేట,డిశంబర్2, ప్రభాత వార్త : రాజంపేట పరిసర ప్రాంతాలలో గత మూడు రోజులుగా పెంగల్ తుపాన్ తో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు, వంకలు పొర్లి ప్రవహిస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో సాగునీటి చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. ఎడతెరిపి లేని వానలకు పంట పొలాల్లోకి అధికంగా నీరు చేరి పంటలు నీటమునిగాయి. వర్షపు నీరు చేరి పంటపొలాలు నీటి కుంటలను తలపిస్తున్నాయి. రాజంపేట పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు రెండు నియోజక వర్గాలు లోని అనేక చెరువులైన ఊటుకూరు, శెట్టి గుంట, వై.కోట, ఎర్ర చెరువులు నిండగా ఉమ్మడి జిల్లాల లోని అతి పెద్ద చెరువులలో పోలి, పెద్ద ఒరంపాడు చెరువులకు, పుల్లంగేరు, పాములేరు, ఎర్రే మడుగులవంటి ఏరులు ప్రవహించడంతో వాటికి కొంత మేర నీరు చేరాయి. వీటి ద్వారా ఏర్పడే వరదనీరు వాగుల ద్వారా కింది భాగంలో ఉండే సోమశిల ప్రాజెక్టులోకి వెళతాయి. తిరుపతి, తిరుమల పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలవల్ల అక్కడి వాన నీరు ప్రవహిస్తూ పుల్లంపేట పుల్లంగేరు ద్వారా రాజంపేట వస్తుంది. తిరుపతి తిరుమల శేషాచల అడవుల్లోని పరిసర ప్రాంతాలలో కురిసిన వర్షాలకు వల్ల వాగులు వంకలు పొర్లి మొదటగా ఓబులవారిపల్లె మండలంలోని పెద్దఓ రంపాడు పెద్ద చెరువు, రెడ్డి పల్లి చెరువు, అటు కింది భాగంలోని మరికొన్ని చిన్నచెరువులు నిండి అక్కడ నుంచి పుల్లంగేరు ద్వారా రాజంపేట పట్టణంలోని పోలి చెరువు లోకి నీరు చేరుతుంది. అది నిండితే చక్రాల మడుగు ద్వారా పెన్నా నదిలోకి సోమశిల ప్రాజెక్టులోకి నీరు వెళుతుంది. ఇప్పటికీ రాజంపేట పరిసర ప్రాంతాలు తిరుపతి పరిసర ప్రాంతాలు లలో వర్షాలు కురుస్తూ ఉండడం వల్ల ఇంకా వరద పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. ఈ వర్షాలు ఇలాగే కురుస్తూ ఉంటే వరదలు మరింతగా పెరిగి భారీ స్థాయికి చేరవచ్చు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసి పెద్ద ఎత్తున వరదలు వస్తూ రైతులకు భారీ నష్టాలను కలిగిస్తూ ఉంటాయి. ఒక్కోసారి ఐదు సంవత్సరాలలో రెండు మూడు సార్లు కూడా భారీ వర్షాలు కురిసి న దాఖలాలు ఉన్నాయి. ఈ వర్షాల వల్ల కొన్ని ప్రాంతాలలో వరి, బొప్పాయ, అరటి, సజ్జ, జొన్న, పూల తోటలు దెబ్బతిన్నాయి. ఇందువల్ల ఈ వస్తువులు ప్రస్తుతం అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానికి నోచుకోక పోవడంతో అందులో నిలవాల్సిన నీరు చేయ్యేరు ద్వారా పెన్నా నదిలో కలిసి సోమశిల ప్రాజెక్టుకు వెళ్ళిపోతోంది. అన్నమయ్య ప్రాజెక్టుకు నీరు చేరి ఉంటే రాబోవు వేసవిలో ప్రాజెక్టు చుట్టుపక్కల ప్రాంతాలు, రాజంపేటకు తాగునీటి సమస్య ఉండేది కాదు. అంతేకాకుండా అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణానికి కూడా తాగునీటి సమస్య పరిష్కారం అయ్యేది. కానీ ప్రభుత్వాలు ఆ ప్రాజెక్టు గురించి పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఇందువల్ల రాబోవు కాలంలో తాగునీటి సమస్య రాక తప్పదని కూడా ప్రజలు అనుకొంటున్నారు. మూడవ రోజైన సోమవారం కూడ ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి.వర్షాలు ఇంకా రెండు మూడు రోజులపాటు కురిసే అవకాశాలు ఉన్నాయని అనుకొంటున్నారు. ఇదే జరిగితే, రాజంపేట, రైల్వే కోడూరు నియోజక వర్గాలలో అనేక చెరువులకు నీరు చేరి నిండే అవకాశాలు ఉన్నాయని ప్రజలు, రైతులు అనుకొంటున్నారు.

షర్మిలమ్మను విమర్శించే అర్హత రాచమల్లుకు లేదు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి లేదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఇర్ఫాన్ భాషా పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొన్ని రోజులుగా షర్మిలమ్మ పై రాచమల్లు చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్ షర్మిల వ్యక్తిగత వ్యవహారాల గురించి మాట్లాడాల్సిన అవసరం రాచమలకు లేదన్నారు. షర్మిలను విమర్శించడానికి జగన్ ఆమోదం పొందారా లేకుంటే మీరే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికుంటే షర్మిల పేరుని కూడా ఉచ్చరించే సాహసం చేసేవారా అని నిలదీశారు. రాచమల్లు దాన ధర్మాలు చేసేది గోరంత ప్రచారం కొండంత చందాన ఉందన్నారు. వ్యక్తిగతంగా విమర్శిస్తే తాము రాజకీయంగా ఎదుర్కొంటామని ప్రశ్నలు సంధిస్తామని సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

మదనపల్లి క్రైమ్, డిసెంబర్ 2 ప్రభాతవార్త.

అప్పుల బాధ తాళలేక ఆటో డ్రైవర్ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తంబళ్లపల్లె పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తంబాలపల్లి మండలం రేణుమాకులపల్లె పంచాయతి, మిట్టమాలపల్లెకు చెందిన వెంకటరమణ కొడుకు రమణయ్య (49) ఆటో నడుపుకుని కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ఇటీవల ఆటో కొనుగోలు కోసం రూ.2లక్షల అప్పులు చేశాడు. మద్యంకు బానిసైన రమణయ్య అప్పు సకాలంలో తీర్చలేకపోయాడు. దీంతో రుణదాతల ఒత్తిళ్లు ఎక్కువయ్యాయి. అప్పు తీర్చే మార్గం లేక, రుణ వత్తెలు భరించలేని రమణయ్య గ్రామ సమీపంలోని ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు తంబళ్లపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ లోకేష్ రెడ్డి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. రమణయ్య అప్పటికి మృతి చెంది ఉండడంతో మృతదేహాన్ని శవపరీక్షలు నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రి మార్చురీ కి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వైభవంగా గీతా జయంతి మహోత్సవాలు ప్రారంభం

వాల్మీకిపురం, డిసెంబర్ 02 ప్రభాతవార్త :

తిరిదే ఆధ్వర్యలోని స్థానిక పట్టాభిరామాలయంలో గీతా జయంతి మహోత్సవాలు వైభవంగా ప్రాంభమయ్యాయి. తిరిదే హిందూ ధర్మప్రచార పరిషత్తు తిరుపతి వారు సంయుక్తంగా పట్టాభిరామాలయ ఆవరణలో సోమవారం గీతాజయంతి ఉత్సవాలను వాసవి మహిళా మండలి అధ్యక్షరాలు యజ్ఞశ్రీ జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం గీతా జయంతి పారాయణాన్ని బ్రహ్మశ్రీ సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు చదివి భక్తులకు వివరించారు. అంతకు మునుపు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో నిత్యం సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 18 రోజుల పాటు 18 అధ్యాయాలు, పారాయణం, ప్రవచనాలను నిర్వహిస్తామన్నారు ప్రజలు, భక్తులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళాసంఘం సభ్యులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయండి

పీలేరు డిసెంబర్ 02 ప్రభాతవార్త :

ఎం.ఆర్.పి.ఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎం.ఎస్.పి పీలేరు నియోజకవర్గం బాధ్యులు గండికోట వెంకటేష్ పిలుపునిచ్చారు. మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి నూతన నాయకత్వ బలోపేతానికి జిల్లాల వారీ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన సోమవారం తెలిపారు. అందులో భాగంగా డిసెంబర్ 4న తిరుపతిలోని డాక్టర్ బాబు జగజీవన్ రావు సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగల సురేష్ మాదిగ, సమన్వయకర్తలుగా ఎం.ఎస్.పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు చెప్పారు. కావున, పీలేరు నియోజకవర్గంలోని మండల, గ్రామ స్థాయి నూతన నాయకత్వాన్ని తరలించేందుకు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి మండల బాధ్యులు, పనిలో ఉండే సీనియర్ నాయకత్వం బాధ్యత తీసుకుని అధిక సంఖ్యలో నాయకులను తరలించి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కాశినాయన, డిసెంబర్ 2 ప్రభాతవార్త

పోరుమామిళ్ల మండలంలోని కాలువ కట్ట, రామిరెడ్డి కుంట గ్రామాల మధ్య కొమరోలు నుంచి పోరుమామిళ్ల హైవేపై సోమవారం ట్రావెల్స్‌కు చెందిన బస్సు వరికుంట్ల గ్రామం కాశినాయన మండలం హైదరాబాదు నుండి పోరుమామిళ్ళకు వెళ్తూ అదే రూట్‌లో బెస్తవారిపేట నుండి బద్వేల్ కు వెళుతున్న ప్యాసింజర్ ఆటోను వెనుక నుండి ఢీకొనగా ఇద్దరు మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు. మృతి చెందిన వారిలో పోరమాల మండలం బట్టబోతుల రోశయ్య, వయస్సు (65) సుబ్బయ్య(60) గాయపడిన వారిలో ప్రకాశం జిల్లా బెస్తవారిపేట మండలం నెంబరు గల ఆటో డ్రైవర్ కంచి వెంకట కుమార్‌తో పాటు మరో ముగ్గురు గాయపడ్డారు. వీరిని మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

భారత రాజ్యాంగ అవగాహన సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

పట్టణంలోని ఖాదర్ హుస్సేన్ మజీద్ వీధిలో జమాతే ఇస్లామీ హింద్ ఆఫీస్‌లో భారత రాజ్యాంగ అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెల్ఫేర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సుభాన్ పాల్గొని భారత రాజ్యాంగ పీఠిక యొక్క అర్థాన్ని ప్రజలకు వివరించారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ,సాంఘిక,ఆర్థిక, న్యాయాన్ని ఆలోచన,భావ ప్రకటన, విశ్వాసం,ధర్మం, ఆరాధనల స్వాతంత్రాన్ని, అంతస్తులోనూ, ఆకాశాల్లోనూ సమానవత్వాన్ని, సమకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి, మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26న ఎంపిక చేసుకొని,శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం అనే పీటికను ప్రజలకు అర్థం అయ్యేలా ఒక్కొక్కటిగా అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం ఒక మతం ఆధారంగా నడవదు రాజ్యాంగం ఆధారంగా నడుస్తుంది మతం అనేది వ్యక్తిత్వం, దేశంలో జీవించే ప్రతి భారతీయునికి సమాన హక్కులు కలిగిన దేశం ఇది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, ఉపాధ్యక్షుడు నజీర్, మీడియా కార్యదర్శి అస్లాం, కోశాధికారి ఇస్మాయిల్,ఎంపిజే సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదకు ఆర్థిక సాయం అందజేసిన ముక్కా వరలక్ష్మీ

ఓబులవారిపల్లి, డిసెంబరు 2, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీలోని రైలు రాజుపల్లె దళితవాడలో సుబ్రమణ్యం పెంకుటిళ్లు కూలిపోవడానికి సిద్ధంగా ఉండడంతో నిరుపేద అయిన ఆయనకు ముక్కా వరలక్ష్మి ఆర్థిక సాయం అందజేశారు. ఫౌండేషన్ ద్వారా ముందు ఆర్థిక సహాయం అందించి నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్న పేదలకు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చి ఆర్థిక సాయం కూడా అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెంచలకోన కోటి నాయుడు పాల్గొన్నారు.

పరిశుభ్రత చర్యలు చేపట్టాలి

దువ్వూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట గ్రామ పంచాయతీలో పలు చోట్ల చెత్త చెదారం, మురికి నీరు నిలబడి ఉందని వెంటనే శానిటేషన్ సిబ్బంది పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన చింతకుంట గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. అలాగే సిబ్బంది ఎవరెవరు ఉన్నారు, ఏఏ పనులు చేస్తున్నారో అన్న విశయాన్ని పరిశీలించి పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఇంటిటి సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. వీధుల్లో నీరు నిలబడి ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలని పేర్కొన్నారు. అలాగే పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన సీమెంట్ రోడ్లు ఎక్కడ వేయాలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అల్లాడుపల్లె వీరభద్ర స్వామికి విశేష పూజలు

చాపాడు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:

మండలంలోని అల్లాడుపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామితో పాటు కేదారేశ్వరునికి సోమవారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామున స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, అర్చనలతో పాటు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాపాడు మాజీ జడ్పీటీసీ మేకల బాబు కుటుంబ సభ్యులు అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మేకల మారుతీ ప్రసాద్, టిడిపి నాయకులు అల్లాడుపల్లె పెరుగు వీరనారాయణ యాదవ్, మాజీ చైర్మెన్ వీరారెడ్డి, భద్రిపల్లె సర్పంచ్ గుత్తి మల్లేశ్వరి, వీరనారాయణ యాదవ్‌తో పాటు పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

తండ్రి చేతిలో కొడుకు హత్య

దువ్వూరు, డిసెంబర్ 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడరు గ్రామంలో సోమవారం తండ్రి చేతిలో కొడుకు హత్యకు గురయ్యాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. కానగూడూరు గ్రామానికి చెందిన హుస్సేన్ బాష(23) తన తండ్రి మహబూబ్ షరీఫ్ చేతిలో హత్యకు గురైనట్లు రూరల్ సీఐ శివశంకర్ తెలిపారు. హుస్సేన్ బాష మద్యానికి బానిసై తన కుటుంబ సభ్యులను, తల్లిదండ్రులను, భార్యను ప్రతి రోజు డబ్బుల కోసం వేధించేవాడు. గత 10 రోజులుగా ప్రతి రోజు 500 లేక 1000 ఇవ్వమని తల్లిదండ్రులను ఒత్తిడి చేసేవాడు. కొద్దిరోజుల క్రితం డబ్బు ఇవ్వలేదని తన తండ్రిని కొట్టి చంపుతానని కూడ బెదిరించాడు. ఇటువంటి సంఘటనలు గతంలో జరగగా సోమవారం ఉదయం హుస్సేన్ బాష మందు సేవించి ఇంటికి వచ్చి డబ్బులకోసం తన తండ్రిని వేధించాడు. డబ్బులు లేవని చెప్పడంతో కోపంతో తండ్రిని బెదిరించసాగాడు. దాంతో భయానిలోనైన తండ్రి మహబూబ్ షరీఫ్ ఇంట్లో ఉన్న రోకలి బండతో హుస్సేన్ బాష తలపై కట్టాడు. దీంతో గాయాలు పాలైన హుస్సేన్ బాషను కుటుంబ సభ్యులు చికిత నిమిత్తం చాగలమర్రి కేరళ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడే మృతిచెందాడు. చనిపోయిన హుస్సేన్ బాషకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. హుస్సేన్ బాష భార్య మహబూబ్ బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రచనా రంగంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ జాతీయ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ ప్రభాకర్

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2 ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణవాసి కవి, రచయిత, పరిశోధకుడు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి డాక్టర్ యం ప్రభాకర్ రచనా రంగంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ జాతీయ పురస్కారానికి ఎంపిక కాబడ్డారు. ఈనెల 8వ తేదీన హైదరాబాదులో ఆయన ఈ పురసారాన్ని సిఈఓ సత్యవోలు రాంబాబు చేతుల మీదుగా అందుకోనున్నారు. ప్రభాకర్ ఇప్

స్కౌట్‌తో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతుంది

ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి - జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం

రాయచోటి డిసెంబర్ 2 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరిలో క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక సేవ పెంపొందడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రమణ్యం అన్నారు. రాయచోటి పట్టణంలోని అర్చన కళాశాలలో సోమవారం నుండి స్కౌట్ మాస్టర్‌లకు, గైడ్ కెప్టెన్లకు బేసిక్ తో పాటు అడ్వాన్స్ నందు ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ మాస్టర్లు, కెప్టెన్లు అందరూ సేవాభావం కలిగి క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం వారంలో ఒక రోజు స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ఒక పీరియడ్ కేటాయించడం జరిగిందన్నారు. స్కౌటిజంతో చిన్ననాటి నుండే విద్యార్థులలో సేవాభావం అలవడుతుందన్నారు. అనంతరం అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులలో నైతిక విలువలు, మానవతా విలువలు పెంపొందడానికి స్కౌట్ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల

బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ బలోపేతం కావడానికి తన వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, జిల్లాలోని స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

ఆద్యంతం.. ఆధ్యాత్మికంగా మణికంఠుని మండలపూజ

- మంగళవాయిద్యాలు, కోలాటాలతో చిందులేసిన అయ్యప్పలు - అయ్యప్పనామస్మరణతో మార్మోగిన పులివెందుల

పులివెందుల రూరల్, డిసెంబరు 2, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలో సోమవారం నిర్వహించిన మణికంఠుని మండల పూజా కార్యక్రమాలు ఆద్యంతం ఆధ్యాత్మికంగా కొనసాగాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివిధ వాయిద్యాలు, కోలాటాలతో అయ్యప్పలు చిందులు వేయగా అయ్యప్ప శరణుఘోషతో పులివెందుల పురవీధులు మార్మోగాయి. పులివెందుల పట్టణ పరిధిలో సోమవారం నుండి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాలు వైభవంగా కొనసాగగా వాటిలో భాగంగా స్థానిక మిట్టమల్లేశ్వరస్వామి దేవస్థానం నందు అయ్యప్పకు ఉదయాస్తమాన ప్రత్యేక పూజలు, అష్టోత్తర శత నామావళి, పంచామృతాభిషేకాలతో అభిషేకం, అనంతరం ప్రత్యేక అలంకరణలో మణికంఠుడు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంకాలం సమయాన మణికంఠుని గ్రామోత్సవం కన్నెస్వాముల కలశారాధనలతో చిన ఆనరుల దీపాల వెలుగులలో కేరళ మంగళవాయిద్యాలు, కోలాటాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం కన్నుల పండుగా సాగింది. ఈ సందర్భంగా హాజరైన సమస్త భక్తజనానికి ఆలయ కమిటి అన్నప్రసాదాలను అందించారు. గ్రామోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు.

పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

కమలాపురం, డిసెంబరు 2, ప్రభాతవార్త:

కమలాపురం మండల పరిధిలోని చదిపిరాళ్ల, గోపులాపురం గ్రామ ప్రాంతాలలో వరి, మినుము, శనగ, పంటలను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, జేడీ నాగేశ్వరరావులతో కలిసి సోమవారం మధ్యాహ్నం పరిశీలించారు. పంటలను పరిశీలనకు వచ్చిన కలెక్టరుతో తెదేపా నియోజకవర్గ రైతు నాయకుడు ప్రభాకర్‌రెడ్డి రైతులు కలిసి పంట నష్టం గురించి తెలియజేశారు. గోపులాపురాని వెళ్లే దారిలో కోళ్లు, పొట్టేళ్లను పెంచుకుంటున్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. వాటి అభివృద్ధికి కావాల్సిన జాగ్రత్తలు తీసుకొని వెటర్నరీ డిపార్ట్‌మెంట్ సలహాలు తీసుకొని పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో రెండు సెంటీమీటర్ల కన్నా తక్కువ అయింది. మంచి వర్షాలు పంటలకు ఎలాంటి ఎక్కువ నష్టం జరగకుండా వస్తున్నామన్నారు. కొన్ని ప్రాంతాల్లోనే అత్యధిక వర్షం ప్రభావం వలన పంటలకు నష్టం జరిగి ఉందని వరి పంట నేలకు ఒరిగిందని కొద్దిగా చాలా తక్కువ స్థాయిలో జరిగాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశీలించేందుకు కలెక్టర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం కమలాపురం నియోజకవర్గంలో వర్షాభావ పరిస్థితి ఏర్పడిందన్నారు. పొలాలలో గ్రౌండ్ లెవెల్‌లో ఫేమస్ శాతం తక్కువగా ఉందని అనుకున్న స్థాయిలో వర్షాలు పడడం లేదని అనుకున్న స్థాయిలో వర్షాలు పడి ఉంటే పంట ఇంకా ఎక్కువ దిగుబడి వచ్చేదని ఆయన తెలిపారు. పంట నష్టం జరిగితే ముందస్తుగా పంట నష్టం జరిగితే అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసేందుకు అధికార సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ వివరించారని తెలిపారు. అన్ని ప్రాణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. కానీ దేవుడు కరుణించి కొద్దిగా వాన కురిసి ఉంటే రైతులకు ఎంత మేలు జరిగేదని ఆయన తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు కట్టడం చాలా కష్టంగా ఉంటుందని ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, స్థానిక తహసీల్దార్ శివ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానశాఖాధికారి సుభాషిణి, వ్యవసాయ పశు సంవర్ధకశాఖాధికారులు మండల స్థాయి అధికారులు, రైతులు, తెదేపా తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మండల నాయకులు వాసుదేవరెడ్డి, శంకర్ యాదవ్, ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆ సొరంగ మార్గం...ఒక ఇంజనీరింగ్ అద్భుతం..!!

చిట్వేలి మండలానికి దేశపుటల్లో గుర్తింపు... దేశంలోనే మొదటి అండర్ టన్నెల్ సుదూర రైల్వే ట్రాక్‌గా గుర్తింపు

నిర్మాణంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కృషి అమోఘం... ప్రయాణికుల రైళ్లను నడిపితే మరింత ప్రయోజకరం

చిట్వేలి,డిసెంబర్ 2, ప్రభాతవార్త:

అన్నమయ్య నెల్లూరు జిల్లాల మధ్యలో వెలిగొండలలో తొలిచిన ఆరున్నర కిలోమీటర్ల రైల్వే సొరంగం ఒక ఇంజనీరింగ్ అద్భుతం. దేశంలో మొదటి సారిగా విద్యుదీకరణ చేసిన అండర్ టెన్నెల్ రైల్వే ట్రాక్ ఇదే. రైల్వే సొరంగం ఎత్తు ఆరున్నర మీటర్లు. అయితే ఓవర్ హెడ్ వైరింగ్ 5 కిలోమీటర్లలో చేశారు. ఆరున్నర కిలోమీటర్లలో ప్రతి పది మీటర్లకు ఎల్‌ఈడి లైట్లు ఏర్పాటు చేశారు. కంకర, స్లీపర్లు లేకుండా బై బ్లాక్ కాంక్రీట్ స్లీపర్లతో ఈ ట్రాక్ నిర్మించారు. 43 నెలల్లో పూర్తిచేసిన ఈ అండర్ టన్నెల్ నిర్మాణానికి 437 కోట్ల రూపాయలు ఖర్చయింది. ప్రస్తుతానికి గూడ్స్ రైలు మాత్రమే ఈ మార్గం గుండా వెళుతున్నాయి.

గుర్రపు నాడా ఆకారంలో నిర్మాణం:

రైల్వే అండర్ టన్నెల్‌కి అటు ఇటుగా గుర్రపు నాడా ఆకారంలో సొరంగ ద్వారం ఉంటుంది. రెండు వైపులా దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు ఉండటంతో సొరంగంలోనికి గాలి ఉధృతంగా విస్తుంది. రైలు అటువైపు సొరంగం లోనికి ప్రవేశించిన మరుక్షణమే ఇటువైపు గాలి వేగం, శబ్ద ప్రకంపనలు భయం గొలిపే విధంగా ఉంటాయి. ఈ సొరంగం లోనికి ఒక్కొక్కరుగా పోవాలంటే సాహసం అనే చెప్పాలి. సొరంగం మధ్యలో కొద్దిసేపు ఊపిరి ఆడని పరిస్థితి ఉంటుందని పలువురు చెబుతారు. సొరంగ నిర్మాణంలోని వెంటిలేషన్ విధానాన్ని కూడా శాస్త్రీయంగా రూపొందించారు. ఈ రైల్వే సొరంగ మార్గం కృష్ణపట్నం ఓడరేవు, లోతట్టు ప్రాంతాల మధ్య సరుకు రవాణా చేయడానికి అణువైన మార్గం. దేశంలోనే అత్యంత పొడవైన విద్యుత్తు రైలు సొరంగ మార్గాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు 02.09.2019వ తేదీన ప్రారంభించారు. చెర్లోపల్లి రాపూరు స్టేషన్ల మధ్యన ఉన్న 6.6 కిలోమీటర్ల పొడవైన ఈ సొరంగం ప్రకృతి రమణీయతల నడుమ ఉంటుంది. 31.08.2019వ తేదీన వెంకటాచలం నుండి చెర్లోపల్లి వరకు రైలులో ప్రత్యేకంగా ప్రయాణం చేసిన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ వెలిగొండలో రైలు ప్రయాణం సరికొత్త అనుభూతినిచ్చిందన్నారు. నేటికీ తన చిన్ననాటి కల సాకారమయిందని తనకు ఎంతో ఆనందంగా ఉందని అభిప్రాయపడ్డారు. దట్టమైన అడవి గుండా రైలు ప్రయాణం ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుంది.

ప్రస్తుతం కేవలం గూడ్స్ రైలు మాత్రమే నడుస్తున్న ఈ మార్గం గుంతకల్లు డివిజన్ నుంచి కృష్ణపట్నంకు వచ్చే రైళ్లకు 72 కిలోమీటర్ల దూరం తగ్గిస్తుంది. అయితే ప్రారంభ సమయంలో త్వరలో ప్యాసింజర్ రైల్లును కూడా నడుపుతున్నట్లు తెలిపారు. పలు సంవత్సరాలు గడుస్తున్నా దాని ఊసే లేదని స్థానికులు అంటున్నారు. కడప నుండి రాజధాని అమరావతికి చేరాలంటే రేణిగుంట గూడూరు స్టేషన్లను చుట్టుకుని రావలసి ఉంది. ఈ మార్గం గుండా అయితే కడప నుండి ఓబులవారిపల్లి చెర్లోపల్లె మీదగా నేరుగా వెంకటాచలం దగ్గర ప్రధాన మార్గంలో కలవచ్చు. ఈ ప్రాంత ప్రజలకు ఉన్న ఆకాంక్షలకు అనుగుణంగా ఈ మార్గంలో ప్యాసింజర్ రైలు నడపాలని స్థానికులు ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నారు.

ప్రభుత్వం ఆలోచించాలి

స్థానిక ప్రజలతో పాటు ఉమ్మడిజిల్లా ప్రజలకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రైల్లును త్వరితగతిన నడపడానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కృషి చేయాలి.

దొండ్లవాగు చంద్రశేఖర్, స్థానిక వైద్యులు.

ప్రభుత్వానికి నివేదిస్తాం

అందరికీ ప్రయోజనకరమైన ప్రయాణికుల రైల్లు ఈ మార్గం గుండా నడిపేందుకు స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి బాద్యులు ముక్కా రూపానంద రెడ్డి ద్వారా చట్టసభలకు తెలియపరచి మండల ప్రజల సుదీర్ఘ కలను సుగమం చేస్తాం.

కాకర్ల నాగార్జున నాయుడు
మండల టిడిపి యువ నాయకులు.

కరాటే ఛాంపియన్షిప్ పోటీలో సత్తా చాటిన యోధా విద్యార్థులు

పీలేరు డిసెంబర్ 02 ప్రభాతవార్త :

అంతర్ జిల్లా కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పీలేరు యోధ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారు. తిరుపతి జిల్లా, రేణిగుంటలో ఆదివారం నేషనల్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించింది. ఈ సందర్భంగా సోమవారం పీలేరులో యోధా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే మాస్టర్ ఇనామిల్ హాక్ మీడియాకు విజేతల వివరాలు తెలియజేశారు. రేణిగుంటలో జరిగిన అంతర్ జిల్లా కరాటే ఛాంపియన్ షిప్ వ్యక్తిగత కటా ఈవెంట్ లో తమ అకాడమీ విద్యార్థులు విభిన్న ప్రతిభాపాటవాలను ప్రదర్శించారని అన్నారు. అండర్ 14 విభాగంలో ముదిత్ సాయి ప్రథమ స్థానం, అండర్ 11 విభాగంలో కస్విక ద్వితీయ స్థానాన్ని, అండర్ 15లో విభాగంలో హితేష్ ద్వితీయ స్థానం, అండర్ 14 విభాగంలో ఫరూక్ తృతీయ స్థానాన్ని, అలాగే వికాస్ అనే మరో విద్యార్థి ఫైట్ లో రెండోవ స్థానానం, కటా ఈవెంట్ ఓపెన్ కేటగిరీలో 3వ స్థానాన్ని తమ సొంతం చేసుకున్నారని కరాటే మాస్టర్ తెలియజేశారు.

మండలంలో ఎడతెరపులేని తుఫాన్

వరి, టమోటాకు తీవ్ర నష్టం

తహశీల్దార్ కార్యాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నిమ్మనపల్లె, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

మండలంలోని పది గ్రామ పంచాయితీల్లో 153 గ్రామ పంచాయితీల్లో శని, ఆది,సోమ వారాల్లో ఎడతరపు లేకుండా కురుస్తున్న తుఫాన్‌కు మండల వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తుఫాన్‌తో పాటు చలి ఎక్కువ కావడంతో వృద్దులు, వయస్సు మీరిన వారు, వ్యాధిగ్రస్తులు గృహాల నుంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. మండలంలోని రైతులకు కోతకువచ్చిన వరి పంట తుఫాన్‌కు నేలపై ఒరగడంతో నష్టం వాటిల్లినట్లు తెలిపారు. అదే విధంగా టమోటా పంట తుఫాన్‌కు పూర్తిగా ధ్వంసం అయినట్లు తెలుస్తోంది. మండలంలో 255హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా ప్రకారం తెలుస్తోందని ఏఓ మురళి తెలిపారు. ప్రభుత్వం తుఫాన్‌కు ముందుచూపుగా తహశీల్దార్ కార్యాయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి అప్పటికప్పుడు సమాచారం తెలుసుకొంటున్నట్లు తహశీల్దార్ ధనాంజనేయులు తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో రోజూ మదనపల్లెకు వెళ్లి కూలిపనులు చేసుకునేవారు. బస్టాండు ప్రాంతంలో బండ్లపై వ్యాపారస్తులు, కూలీలకు జీవనభృతి కోల్పోయిందన్నారు.

మండలంలో దెబ్బతిన్న వరిపంటలు

కురబలకోట, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

తుఫాన్ తాకిడికి కురబలకోట మండలంలో పంటలు దెబ్బతిన్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న ముసురువర్షాల వల్ల కోతకొచ్చిన వరిపంట, టమోటా పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ వర్షాల వల్ల చెరువులకు, కుంటలకు చెప్పుకోదగ్గ వర్షపునీరు రాలేదు. చేతికొచ్చిన పంటలు దెబ్బతినడంతో బాధిత రైతులు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ వ్యవసాయ అధికారికి వినతిపత్రాఉ సమర్పించారు. ఇప్పటి వరకు మండలంలో 32ఎకరాలు దెబ్బతిన్నట్లు గుర్తించామని ఏఓ రాధ తెలిపారు. కురబలకోట మండలంలో నిన్నటి వరకు 39.8మిల్లీమీటర్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని క్రిష్ణజింక మృతి

ములకలచెరువు, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

గుర్తు తెలియని వాహనం ఢీ కొని క్రిష్ణ జింక మృతి చెందిన సంఘటన సోమవారం ములకలచెరువులో చోటు చేసుకొంది. అటవీశాఖ అధికారుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. జింకల మందలో నుంచి ఓ క్రిష్ణ జింక తప్పిపోయి ములకలచెరువులోకి వచ్చిందన్నారు. అయితే జింక రోడ్డుపై హల్‌చల్ చేయడంతో ద్విచక్రవాహనదారు ఇబ్బందులకు గురియ్యార. కదిరిరోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో క్రిష్ణ జింక తీవ్రంగా గాయపడి మృతి చెందింది. మృతి చెందిన క్రిష్ణజింకను కొనుగొన్న అటవీప్రాంతంలో కననం చేసినట్లు ఫారెస్టు బీట్ ఆఫీసర్ గోపాల్ తెలిపారు.

అయ్యప్ప స్వామి వైభవంగా గ్రామోత్సవం

పెండ్లిమర్రి, డిసెంబరు 2, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరులో అయ్యప్పస్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆటల పాటలతో మంగళ వాయిద్యాలతో వైభవంగా ఊరేగించారు. అయ్యప్ప స్వామి పల్లకిలో భక్తజనంతో కన్య స్వాములతో వైభవంగా ఊరేగించారు. గురుస్వాములు పాల్గొని కన్నెస్వాములతో ఆటల పాటలతో ఊరికి పంపించారు. స్వామి అయ్యప్ప పాటలతో స్వామి వారిని వైభవంగా ఊరేగించారు. అలాగే భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సాయుధ దళాల జెండా దినోత్సవ కార్ ఫ్లాగ్‌లు, స్టికర్లు ఆవిష్కరించిన కలెక్టర్ చామకూరి

రాయచోటి డిసెంబర్ 2, ప్రభాత వార్త

ఆన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ చామకురి శ్రీధర్, సాయుధ దళాల జెండా దినోత్సవం (డిసెంబర్ 7) సందర్భంగా ప్రత్యేక కార్ ఫ్లాగ్‌లు మరియు స్టికర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి శ్రీ ఎమ్.డి. రజాక్ ఖాన్ కూడా పాల్గొన్నారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, సాయుధ దళాల త్యాగాలు మరియు సేవలను గుర్తించేందుకు జెండా దినోత్సవం ఒక ప్రత్యేకమైన అవకాశం అని పేర్కొన్నారు. మాజీ సైనికులు, వీరనారులు మరియు వారి కుటుంబాల సంక్షేమానికి మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎస్సార్టీ కళాశాలలో ప్రాజెక్ట్ ఎక్సపో

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త :

మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి, సివిల్ డిపార్టుమెంటు హెవొడి సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఎక్సపో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, మోడల్ మేకింగ్ చాలా చక్కగా చేశారన్నారు. ప్రాజెక్టు ఎక్సపోలో భాగంగా హెవొడి సురేష్ బాబు మాట్లాడుతూ ఐడియాలు మోడల్ మేకింగ్ ద్వారా అమలు చేయబడతాయి మరియు ప్రయోగాత్మకంగా విజయాన్ని సాధిస్తాయి అని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్ రెడ్డిలు ఈ ప్రాజెక్టు ఎక్సపో విద్యార్థులకు ఉపయోగకరంగా వున్నాయన్నారు. అనంతరం ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేంకటేశ్వర రెడ్డి, హెవొడీలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

1998 డిఎస్సీ ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పొడిగించాలి

లక్కిరెడ్డిపల్లి, డిసెంబర్ 02 ప్రభాతవాక

1998 డీఎస్సీ ఎం.టి.ఎస్. ఉపాధ్యాయుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పొడిగించాలని ఎం.టి.ఎస్.యూనియన్ అధ్యక్షుడు చంద్రమోళి రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి సోమవారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు రెగ్యులర్ ఉద్యోగులుగా కాకుండా ఎం.టి.ఎస్.కాంట్రాక్టు ఉద్యోగులుగా గత ప్రభుత్వం 11 నెలలు జీతం మాత్రమే ఇచ్చారని, అలాగే రిటైర్మెంట్ వయస్సు కూడా 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరాలకు పొడిగించాలన్నారు. పదవీ విరమణ తర్వాత కనీస పెన్షన్ సదుపాయం లేదు. సర్వీస్‌లో ఉండి ఎవరైనా అకాల మరణం చెందితే ఎటువంటి ప్రయోజనాలు గత ప్రభుత్వం కల్పించలేదు. ఇప్పటికే చాలా మంది రిటైర్డ్ అయిపోయారు. వచ్చే డిసెంబర్‌కి మరి కొంత మంది రిటైర్డ్ కావాలసిన వాళ్లు ఉన్నారు. రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా 62 సంవత్సరముల సర్వీస్ ని పొడిగించి 12 నెలల జీతం తో పాటుగా పదవీ విరమణ పొందిన తర్వాత కనీస పెన్షన్ సదుపాయం కల్పించే అవకాశం ఇవ్వాలి. సర్వీస్ లో ఉండి అకాల మరణం చెందితే తగు రీతిన ఆర్థికంగా సహాయం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 1998 డీఎస్సీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

తొట్లపల్లె అచలనంద ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విరాజనంద స్వామి అయ్యప్పస్వామి ఆలయం నందు అయ్యప్ప దీక్షా దారులను ఉద్దేశించి స్వామి వారు వారికి మార్గ నిర్దేశనం చేశారు. ధర్మాన్ని పట్టుకోండి ధర్మాన్ని ఆచరించండి ధర్మాన్ని కాపాడితే అప్పుడు అందరూ సుఖంగా అంటారు. దేశమ్ కొరకు అవసరమైతే ఆయుధం పట్టాలి. కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలి. అన్నదమ్ములు, కుటుంబసభ్యులు ముందు ఒకరోజు కు ఒక సారి ఐనా అందరూ కలసి భోజనం చేయండి. ఐకమత్యం ఇంటినుండే మొదలవ్వాలి. పురాణాల కథలవిని అందులో అంతరార్థాన్ని స్వీకరించాలి.

ఎండిఎస్ చివరి సంవత్సర పరీక్ష ఫలితాలు విడుదల

కడప డిసెంబర్ 2, ప్రభాతవార్త:

ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ నిర్వహించిన ఎండిఎస్ చివరి సంవత్సరం పరీక్ష ఫలితాల్లో కడప దంత వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులకు మెదటి ర్యాంకులు వచ్చాయని ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్న తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ మొదటి ర్యాంకులలో వచ్చిన డాక్టర్ కుప్పాల. వెంకట శ్రీకాంత్ మెదటి ర్యాంకు, డాక్టర్ కె.వి.భావన రెండోవ ర్యాంకును సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్నా తెలిపారు. విద్యార్థుల ర్యాంకులకు కారణం అయిన ప్రొస్టోడెంటిక్స్ హెచ్ఒడీ సుధామాధురి మరియు అసోసియేట్ ప్రొఫెసర్స్ డాక్టర్ పి. శేషారెడ్డి, డాక్టర్ జి. మహలక్ష్మి, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.